
# గ్రహణం

డా॥ వెల్చాల విజయ రాఘవ రావు



వారాలు చేసుకుని చదువు సాధించాడు వామన్రావ్. జీరో నుంచి హీరోదాకా ఎంత దూరపు ప్రయాణమో అది! రాళ్లూ రప్పలూ దాటేసుకుంటూ, రాహుకేతువులను ఢీకొంటూ, రాజులు పవళించే సోఫాల్లో నడుం వాలుస్తున్నాడిప్పుడు.

హమ్మయ్య!

అందుకే గామోసు కింజల్కంలా ఒక కాలు నేలమీదస్థిరపడితే తప్ప. మరో కాలుముందుకు పెట్టడు. జీవితాన్ని అణువణువునా పీకిపెట్టి భూతద్దాలతో

పరిశీలిస్తూ గతంలో తెలిసో తెలియకో జరిగిన పొరపాట్లకు తన్ను తానే క్షమించుకోకుండా, అతి జాగరూకుడై భవిష్యత్తును కబళించుకుపోతూంటాడిప్పుడు. వరి కూడుకు నోచుకోని చిన్నతనంనుంచి వజ్ర వైఢూర్యాల ప్రస్తుత వ్యాపారం దాకా, నిజాయితీతో, ఘర్మజలం కార్చీ కార్చీ, వెయ్‌వేల మైళ్ల పయనం దాటేసుకొచ్చాడంటే మాటలా మరి! 'పెళ్లే కాదేమో!' అన్న పీడకలను మునివేళ్లతో సహా తుడి చేసి, పేద్ద జమీందారుల కుటుంబంలోంచొచ్చిన వసంతలక్ష్మిని వరించాడు వామన్రావ్.

పుట్టుకతోనే నోట్లో వెండి చెంచాతో జన్మించిన వసంతలక్ష్మికి జీవితమంటే మహారాజాగా కిలకిలలాడే బొమ్మలాటన్నమాట! అట్లు తింటూ, ఆవకాయ నంజుకుంటూ ఆడుతూ పాడుతూ గడుపుతుంది కాలాన్ని. సముద్రమథనం చేశాక, విషాన్ని కంఠస్థం చేసుకుని, అమృతాన్ని సాధించిన వామన్రావంటే అవితాభిమానం తనకు.

అయితే భర్తమీద ఒక్కటే 'షికాయత్'! మరిచినా మరుపుకు రాని అతని మహాకష్టకాలపు చిన్నతనపు మాటలూ, చేష్టలూ, ఇప్పటికీ ఎప్పుడోప్పుడు ఈ దైనందినపు వంటకాల సురుచిలో కుంకుడుకాయ నురుగు కలుపుతూ, పానకంలో పుడకలిరికిస్తూ, కమ్మటి పెరుగులా తోడుకోవాల్సిన పాలను పిప్పిలా విరిచేస్తూంటాయి. అందుకే అడపా దడపా అతని 'సణుగుడెం'తో అపస్వరంగా వినిపిస్తుంది వసంతలక్ష్మికి.

పేరైతే వామన్రావ్. ఎత్తు మాత్రం మింటినంటుతుంది. ఆజానుబాహువు. అందమైన వర్చస్సు. అయినా సరే, "తాహత్తు పెరిగిన కొద్దీ రివర్స్ ప్రపోర్షన్‌లో కుంచితమౌతుంటుంది మీ మనస్సు సార్!" అని మజాక్ చేస్తుంది, భార్య రసికంగా రక్తికడుతున్న ఘడియల్లో! వెయ్యి వసంతాలపాటు వర్ధిల్లేలా వసంతలక్ష్మికి జంట కూర్చాడు గదా సృష్టికర్త! మరింకేం కావాలి గనక!

"తక్కువేమీ మనకూ, రాముడు పక్కనుండువరకూ ... " అంటూ కూనిరాగాలు తీస్తూనే ఉంటుంది తను, బాత్‌రూమ్‌లో.

"భ్రష్టాచారులను బతకనియ్యం ... దొంగలను దోచేస్తాం మేమే ... చేలల్లో బంగారం పండుతుందింక ... చెట్లన్నీ తేనె కార్చి తీరుతాయి .... బీద సాదలు కుబేరుడికి అప్పులిస్తారింక .... హతాశులైన దళితులకు హంస తూలికా తల్పాల్లో శయనించబోయే రోజులు కల్పించి తీరుతాం .... ఇందుకు మీరంతా చెయ్యాల్సిందొక్కటే అతి స్వల్పకార్యం ... కడుపులో చల్ల కదలకుండా చెయ్యొచ్చుది! మీ భవిష్యత్తు బంగారంలా నిగనిగలాడాలంటే, కళ్లు మూసుకుని మాకు ఓట్లు

**మా** ఆయన, నేను సినిమాకి వెళ్లుదామని అనుకున్నాం. ఆయనకి పాతసినిమాలు, కుటుంబ కథాచిత్రాలు ఇష్టం. నాకు నచ్చకపోయినా, ఆయనతో చూడాలికదా. మొదటిసారి ఉమ్మడి కుటుంబం చూసినాము. నాకు నచ్చక గొడవ పడ్డాం. తరువాత పచ్చని సంసారం, విచిత్ర కుటుంబం చూసి, అవీ నచ్చక మళ్లీ పోట్లాట. ఆ తరువాత ఓ రోజున, ఏదీ నచ్చకపోతే కలహాల కాపురం వచ్చింది నడు వెళదాం అని అన్నారు మా ఆయన.

అలాగే చూసి వచ్చాం. అదేమిటో తమాషా అసలు కలహాలు లేనేలేవు మా మధ్యన.

**-ఆర్. మాధురి,** మచిలీపట్నం

వేసేయండంతే! ఇహ చూస్కోండి ... మా తడాఖా....!"

గడ్డం గీచుకుంటూ రేడియో ఠప్పున కట్టేశాడు వామన్రావ్!

"ఏం ప్రగల్భాల్రా బాబోయ్! రిపేర్ చేయించినా ఇలాగే వాగోతూ ఉంటూనే ఉంటుందని మాటిమాటికీ కొత్తది కొంటూనే వచ్చా ... కానీ ఈ మాయదారి రేడియోకి తన పాత అలవాట్లు పోవు గదా...!"

నవ్వుతూ సణుగుతూ, సణుగుతూ నవ్వుతూ పరంపరాగతమైన తన లెక్చర్ మొదలెట్టాడతను. "మనుషులు మారాలి ... మనసులు మారాలి ... గానీ జడమైన రేడియోలేం చేస్తాయ్.... పాపమని!" ఎన్నో సాధక బాధకాలు తెలిసిన ఆ పెద్దమనిషికీ విషయం అవగతం కాలేదని ఎలా అనుకోవడం?


అప్పుడే దడాల్న పరిగెత్తుకునొచ్చి, వసంతలక్ష్మి భర్త చేతుల్లోంచి లాగేసిందా రేజర్.

"ఎన్నిసార్లు చెప్పాలండీ గ్రహణం పట్టినప్పుడు గడ్డం గీచుకోకూడదని?! పది రోజుల్నుంచీ పట్టున ప్రతి పేపర్ కాలంలోనూ అరుదైన ఈ అద్భుత సూర్యగ్రహణాన్ని గురించి రాస్తూనే ఉన్నారు కదా? కాస్త పట్టు విడిచాక గడ్డం చేసుకోడానికభ్యంతర మేమిటి చెప్పండి? ఎంత పెద్ద గవర్నమెంట్ సర్వెంట్లయినా, ఈ రోజుల్లో దొంగలు పడ్డ ఆర్నెల్లకు కుక్కలు మొరిగినట్టు తాపీగా చాయ్, కాఫీలు తాగి, తాంబూల సేవనం చేస్తూ ఆఫీసులకు చేరుకుంటారు కదా తమకు తోచిన టైమ్‌కు. మరి ఆఫీసూ లేదు, అల్లపచ్చడీ లేదు ... నట్టింటి సోఫాలో కాలుమీద కాలేసుకుని కావాల్సిన లక్షలు సంపాయిస్తున్న మీకింత హడావుడీ ఎందుకంటా ..."

చటుక్కున చెయ్యి పట్టుకుని భార్యను దగ్గరకు లాగేసుకుని, సోఫాలో కూలబడి, 'సణుగుడు' కంటిన్యూ చేస్తున్నాడు మరింత హుషార్‌గా రావ్ "ఛలో ... నువ్వు చెప్పిందే నిజమనుకుందాం. అయినా మన 'దేశానికే' పట్టిన ఈ గ్రహణానికి విడుపంటూ ఉంటుందంటావా వసూ! నాకు నమ్మకం లేదు సుమీ! నిన్నగాక మొన్న మూడు మర్డర్లు చేయించి, ముప్ఫయ్ దుకాణాల్లో దోపిడీ కొట్టి, నగదు మూటల్లో కుక్కేసిన నల్లధనం పుణ్యమా అంటూ ముఠాలతో సహా ఎలక్షన్లు గెలిచి, గెలిపించి, మంత్రులుగా పట్టాభిషేకం కట్టుకున్న మహానుభావులు కొందరు, చోటు మార్చినా ప్లేటు మార్చకుండా శ్రీరంగనీతులు చెబుతూ పోతుంటే, మన మేం సాధించగలం నువ్వే చెప్పు, వసూ! దమ్ములుంటే, ధైర్యం చేసుకుని రేపవళ్లూ కార్యరతులైతే పల్లవుతాయని వేరే చెప్పాలా?"

కమ్మటి దలియా ఉప్మా, వెండికంచంలో తెచ్చి పెట్టింది వామన్రావు ముందామె.

"అబ్బా! మీ రెప్పుడూ చీకటి కబుర్లే



చెబుతుంటారు గానీ, వెలుగుని వెతికైనా జ్ఞాపకం చేసుకోరెందుకంటా! ఇప్పుడొచ్చింది సరే సరి ఈ గ్రహణం రాకముందు, శతసహస్ర కిరణాలతో సప్తాశ్వాల రథంపై సవారైన సూర్యదేవుడు మీకు సుతరాం కనిపించనే కనిపించలేదా! అందాకా ఎందుకూ గ్రహణం ముగియగానే మళ్లీ అదే రథం గలగలా కదులుతూ భూమ్యాకాశాలను భవ్యరశ్మితో జగజ్జేయమానం చేస్తుందని ఢంకా బజాయించి చెప్తా! ... ఆకాశంవైపు చూడండి. గుంటల్లోకీ గుబారాల్లోకీ కాదు .... రాజహంసలను చూడండి, గుడ్లగూబలను కాదు!"

ఉప్మా చప్పరిస్తూ ఊకదంపుడు కబుర్లు ముందుకు సాగిస్తూనే పోతున్నాడు వామన్.

"ఆహా! ఇలాంటి లెక్చర్లు నాకూ తెలుసోయ్! మొన్న మా పనివాళ్లు కొందరు 'రాషన్'కోసం దుకాణానికెళ్తే, కిరోసిన్‌లో కుళాయి నీళ్లూ, ఎర్ర మిర్చిలో ఇటుకల పొడుమూ ఇలా పట్టపగలే కంట్లో కారం కొట్టి డబ్బు చేసుకుంటున్నారట! యాభై ఏళ్ల స్వాతంత్ర్యం తర్వాత ఏం సాధించాం మరి నీవే చెప్పు, తల్లీ!"

సరైన జవాబుకు మాటలు వెతుక్కుంటూ టీ.వీ. ఆన్ చేసింది: 'జుయ్యి'మని అంతరిక్షంలోకి అవ్వాయి చువ్వాయిలా దూసుకుపోయింది శ్రీహరి కోట నుంచి పి.ఎస్.ఎల్.వి. రాకెట్!

ఒక్కసారి ఆశ్చర్య చకితులై, భార్యాభర్తలిద్దరూ మాటలు మానేసి, చూస్తూనే ఉండిపోయారా రంగురంగుల ఛాయా చిత్రాలవైపు! మానవుని మేధ మిన్నుదాటి అంతరిక్షంలోకి చొచ్చుకుపోతోంది! 'వర్క్ ఈజ్ వర్‌షిప్! కర్మయోగపు మర్మమే అది!'- క్షణం మళ్లీ నిశ్శబ్దం.

తర్వాత అందామె "చూస్తూ చూస్తూ జ్ఞాపకమొచ్చింది. ఇవ్వాళ మా క్లబ్బులో గోల్డెన్ జూబ్లీ

## పాపం తట్టుకోలేడు

జాకీచాన్ చిత్రాలు చూడనివారు ఉండరు. అద్భుతమైన సాహసకృత్యాలు, అనితరసాధ్యమైన ఫైట్స్, అసాధారణమైన హాస్యం....అన్నీ కలిపితేనే జాకీచాన్. పిల్లలే కాదు...పెద్దలుకూడా జాకీచాన్ చిత్రాలంటే థియేటర్లకి పరిగెత్తుతారు.

హాంగ్‌కాంగ్ టు హాలీవుడ్ ప్రయాణం చేసి, ఇంటర్నేషనల్ యాక్షన్ కింగ్‌గా కీర్తి సంపాదించిన జాకీచాన్ హాలీవుడ్‌లో హోటల్సులో ఉన్నప్పుడు ఏంచేస్తాడో తెలుసా? అక్కడ లాండ్రీ ఛార్జిలు భరించలేనంత ఎక్కువ కనుక తన మేజోళ్లు, డ్రాయర్లు, బనియన్లు హోటల్ రూములో రాత్రి తనే ఉతుక్కుని ఆరేసుకుంటాడుట.

సినిమాల్లో విలన్లు జాకీచాన్ బ్లోస్‌కి తట్టుకోలేరు. అలాగే హాలీవుడ్ హోటళ్లలోని వాషింగ్ ఛార్జీలకు తట్టుకోలేకపోయేనాడు జాకీచాన్.

టి. ప్రసాద్, చెన్నై

సెలబ్రేషన్స్ ఆఫ్ ఇండియన్ ఇండిపెండెన్స్ మూలంగా బ్రహ్మాండమైన మీటింగ్ పెట్టారు. మహిళా మండలిలో జరిగే ఈ సమారోహాలకు నేనే అధ్యక్షత వహించాలి. గ్రహణం ముగిశాక, గడ్డం గీసుకుని, స్నానమూ, భోజనమూ చేసి మీ పని మీరు చూసుకోండి. నే వెళ్లొస్తా మరి!"

హడావుడిగా లేస్తున్న భార్యామణి చీర కొంగులాగి అడిగాడు తాపీగా. "అవును గానీ, ఆ రెండు వజ్రాల మాటేమన్నా తెలిసిందా మళ్లీ!"

"అవన్నీ తర్వాత చెబుతా. ఇప్పుడా చర్చకు సమయం కాదు కదా!"

పవిట సర్దుకుని, లేచి బట్టలు మార్చుకుని ముస్తాబవడానికి తయారవుతోంది వసంతలక్ష్మి.

దొంగలు పడ్డారో, ఇంటి దొరలే దోచుకున్నారో వాళ్ల బీరువాలోంచి రెండు విలువైన వజ్రాలు మాయమైనాయీమధ్య.. బోలెడుమంది నౌకర్లూ చాకర్లూ .... ఎవరిమీద అనుమానపడ్డం చెప్పండి!

వాలాయితీగా పోలీసులకు చెప్పారు కూడా.


ఓ రోజున రావుగారు లేని సమయంలో ఒక పోలీసు బంట్రోతు ఇంటికొచ్చి వసంతమ్మను కలిశాడు. "అమ్మా! మేం తల్చుకుంటే, క్షణంలో ఆ రెండు వజ్రపు రాళ్లనూ, అవి లంకించుకెళ్లిన తొత్తు కొడుకులనూ మీ కాళ్లముందర పడేయిస్తాం తల్లీ! అందుకు కాస్త మీ చలవ కావాలి కదా! కుబేరుల్లాంటి శ్రీమంతులు. తునకో పరకో మా 'చాయ్ పానీ'కోసం మీ ఖుషీ కొద్దీ పడేయండంతే! ఎడమ చెయ్యిచ్చింది కుడి చేతికి తెలియనివ్వం!"

కోపమూ, నవ్వూ రెండూ ఒకేసారొచ్చాయి వసంతలక్ష్మికి. వజ్రాలు పోగొట్టుకుని తర్జనభర్జన పడుతున్న సమయంలో వాళ్లింట్లో బారసాలో, పెళ్లో జరిగినట్టు ఖుషీ కొద్దీ ఇమ్మంటున్నాడీ పోరగాడు! ఏం చెప్పడం? చిన్నవాళ్ల మనసు చిన్నగా కాకపోతే గొప్పగా ఎలా ఆలోచిస్తుంది మరి!

"అలాగే ... చూద్దాంలేవోయ్!" అంటూ ఆ పెద్దమనిషిని చాకచక్యంతో వదిలించుకుందామె. ఈ మాటే గనక వామన్రావ్‌కు తెలుస్తే మండిపడి, మళ్లీ కొండవీటి చాంతాడంతటి రభస లేవదీసుకొస్తాడన్న భయంతో అతనికీ వార్త చెప్పదలుచుకోనేలేదసలు. వందలాది వజ్రవైఢూర్యాల్లో కాస్తంతటి ఈ రెండూ పోతే వాళ్లకు లెక్కేమిటి గనక! ఫక్తు వ్యాపారపు అసూల్లననుసరించి వాటి ఆచూకీ తీసి తీరాలంటే ... మరేం ప్రమాదం లేదు ప్రస్తుతం ....

పండగరోజులా పసుపూ కుంకుమా దట్టించింది. పట్టుచీర కట్టుకుంది. హోదాకు తగ్గట్టు జిగేల్‌మనే నాలుగు వరసల వజ్రాలహారం వేసుకుంది. వాటి కాంతికి వత్తాసిగా ఆమె బంగారు మంగళసూత్రాలు నిగనిగలాడే ఆమె సుందర దేహాకాశంలో సూర్యచంద్రుల్లా ధగధగ మెరుస్తున్నాయి.

అతి ప్రముఖమైన యాభై ఏళ్ల స్వాతంత్ర్య దినోత్సవాల సభకి తాను సారథ్యం వహించాలివ్వాళ మరి! అలాంటి సమారంభాలామెకు కొత్తేం కాదు సుమండీ! కాగా, ఇవ్వాళ అనుకోకుండా మరొక అద్భుతమైన శుభసమాగమం కలిసొచ్చింది కదూ ... ఈ గ్రహణ సందర్భంగా గుళ్లో యజ్ఞం చేయిస్తోందామె. అఘమర్షణ స్నానమయ్యాక పెద్దలు



వందమంది అతిథులకు భోజన ప్రసాదాలు పంచి, బ్రాహ్మలకూ, ముత్తయిదువలకూ తగు రీతిగా దానతాంబూలాలు సమర్పించమని సలహా ఇచ్చారు.

కారు కదిలింది.

మెర్సెడెస్ బెంజ్‌లోంచి డ్రైవర్ మస్తాన్‌కిప్పుడే తిరిగొస్తానని చెప్పి, పూల దుకాణం వేపుకు నడుస్తున్నది. వెనుక నుంచెవరో సూటూ బూటూ తొడుక్కున్న మహా జెంటిల్మెన్‌లాంటి యువకుడు నెమ్మదిగా అతి వినయంతో చెవిలో ఊదినట్టు చెప్పాడు "అమ్మా! మీరు కార్లో వెళ్తుంటే, ఆ కొట్టు ముందర నుంచుని నేనూ వస్తున్నానన్నట్టు చేతులూపుతూ సంజ్ఞలు చేస్తోందమ్మా!"

"ఎక్కడా? ఎక్కడా? మా మీటింగుకి తనూ వద్దామనేమో ... ఎవరో తెలిసినమ్మాయేే అయి ఉంటుంది ... చూపించు మరి!"

పూలకొట్లకు కొంచెం ముందుగా సన్నటి గల్లీ. అక్కడ జన సమూహం శూన్యంలా ఉంది. వసంతలక్ష్మి ఆ గల్లీవైపు కాలు కదిపిందో, లేదో హఠాత్తుగా ఆ జెంటిల్మెన్ యువకుడు కనురెప్పలు మూసుకుని తెరిచే లోపల, ఆమె అమూల్యమైన వజ్రపుహారం, మంగళసూత్రాల వరుసతో సహా పుటుక్కుమని ఎంతో చాకచక్యంతో తెంచేసుకుని చూస్తూ చూస్తూనే గుంపుల్లో కలిసి పలాయనమైపోయాడు.

శిలా విగ్రహంలా నిశ్చేష్టురాలైంది వసంత. ఆ క్షణం చీకటే చీకటి! అచ్చం వామన్రావ్ వర్ణనలకు పోల్చవచ్చా చీకటిని .... ! కానీ, ఆమెకీ సమయంలో అంత మతిస్థిమితమేదీ!

అంత ఆదుర్దాగా ఇంటినుంచి బయలుదేరిన 'అమ్మగారు' ఇంకా కారులోకి రాకపోవడం చూచి, డ్రైవర్ మస్తాన్ ఆమె కదిలి వెళ్లిన గల్లీవైపుకు తిప్పాడా వాహనాన్ని.

జబర్దస్తీగా హారాలు తెంపినందున ఆమె మెడచుట్టూ రాపిడికి నెత్తురుమయమైంది. రావణుడి బాణాలు తగిలిన జటాయువులా, ఆ హృదయ విదారక క్షణాల్లోంచి మెల్లమెల్లగా కోలుకుని, పైట అంచును మెడదాకా లాగేసుకుని మరో దుస్స్వప్నం దూరమైనట్టూ, అసలేమీ జరగనట్టూ మామూలు ముసిముసి నవ్వులు కొనితెచ్చుకుని "మస్తాన్! అక్కడ కొనుగోలు సందడి పండగకోసం గామోసు కిటకిటలాడుతోంది. ఆ పూల బుట్టలు నువ్వే తీసుకురావోయ్!" అంటూ నోట్ల కట్టొకటి డ్రైవర్ చేతిలో పెట్టి కారులో పోయి వాలబడిందా ఇల్లాలు!

నేతల విగ్రహాలకు ధారాళంగా పూలదండలు వేశారు. మహిళామణులెందరో మాతృభూమి చరిత్ర విశేషాలనూ, గతించిన మహామహుల

ఇది జరిగి చాలారోజులు అయింది. అయినా, ఇప్పటికీ నవ్వు వస్తూంటూంటుంది తలుచుకుంటే.

మా అన్నకొడుకుకి చాలా తెలివితేటలు. ఎప్పుడు ఏవో అమాయకపు ప్రశ్నలు వేస్తుంటాడు. ఓరోజు మేమందరం బయట కూర్చొని ఉన్నాం. మా వంశీ వచ్చి మా వదినను అడిగాడు: మమ్మీ! నేను ఎలా పుట్టాను...అని. దానికి మా వదిన ఏమి చెప్పాలో తెలియక, మీ డాడీని అడిగితే ఇచ్చాడు...అని సర్ది చెప్పింది.

దానికి వాడు వెంటనే, మరి పక్కింటి ఆంటీకికూడా నాలాంటి బాబే కావాలట. డాడీని అడగవా, మమ్మీ...అని అమాయకంగా అడిగాడు. అంతే...ఆ మాటకు మేము నవ్వు ఆపుకోలేకపోయాం.

-చందూ వంశీ, ప్రొద్దుటూరు

త్యాగశౌర్యాలనూ శ్లాఘిస్తూ భాషణలు చేశారు. భావగీతాలు పాడారు. సినిమాలు చూపించారు. బిరుదులూ, అవార్డులూ భిన్నభిన్న సుకృతాలకోసం పంచేశారు .... జెండా వందనం జరిగింది. జాతీయగీతం సమూహగానం చేశారు. ఆ కార్యక్రమం ముగిసిందో లేదో గుడికెళ్లి, సన్నాయి వాద్యాల సుస్వరనాదాల మధ్య శాస్త్రోక్తంగా జరిపించవలసిన మంగళ మహత్వచర్యలన్నీ ముగించుకుంది. బ్రాహ్మణ సంతర్పణ, బ్రహ్మోత్సవంలా జరిగింది. మంగళహారతిని మనసారా కళ్లకద్దుకుని మళ్లీ కారులో కూర్చుంది. పట్టుచీర పల్లూ, మెడ గాయంమీద కట్టింది కట్టినట్టు విప్పనే లేదెంత మండుతున్నా!

ఇంటి లోపలికి గడప దాటగానే, మంగళ సూత్రాల స్థానంలో మంచి పసుపు కొమ్ములు రెండు మరో బంగారు గొలుసుతో బంధించి దేవుడి విగ్రహం ముందర తనంతట తానే మూడు ముళ్లూ వేసేసుకుంది ....

వ్యాపార వ్యవహారాలన్నీ సరిదిద్దుకుని, మరో కారులో, మరో అదనపు వజ్రవైఢూర్యాల మూటతో గడప తొక్కిన వామన్రావ్‌కు, గ్రహణ సమాప్తిని సందర్భించుకుని టెంకాయతో దృష్టి తీసి, మంగళహారతి పట్టి, డైనింగ్ రూమ్‌లోకి తీసుకెళ్లి కాఫీ ఫలహారాలిచ్చింది ఆప్యాయంగా! 'కార్యేషు దాసీ, కరణేషు మంత్రీ!' వగైరా వగైరా .... సహధర్మపత్నీ! మొత్తం శ్లోకం జ్ఞాపకం రాకపోయినా, ఒళ్లు గగుర్పొడిచింది తన భార్య పవిత్ర చర్యల దృశ్యాన్ని కళ్లారా జుర్రుకుంటూన్న .... రావుగారికి.

ఫలహారపు కంచం బల్లమీద పెడ్తూ, కించిత్తు నేలకొంగిన వసంతలక్ష్మి మెడలో మామూలు బంగారపు తళతళలకు బదులు పసుపు కొమ్ములు కనిపించాయతనికి.

"అదేంటి వసూ! మెళ్లో ఏదో కొత్తగా ఉందే! ఏంటి కథ?"

"అఁ ... ఏం లేదండీ! ఇవ్వాళ సూర్య గ్రహణపు పట్టు విడుపులకోసం గుళ్లో పూజ చేయించాం కదూ! .. " మాటలు ముగియకుండానే మరో మాటల్లోకి తిప్పేసింది వ్యవహారాన్ని. "అరే! ఎంత తెలివితక్కువదాన్ని! మీకు ప్రసాద మివ్వకుండానే ఫలహార మిచ్చేశా సుమండీ!" వంటింటివైపు దేవుడి పాలవెల్లి దగ్గరకు చేరుకుందో లేదో, దూరంగా వసంతలక్ష్మికో యక్ష ప్రశ్న వినిపించింది

"ఇంతకూ గ్రహణం ముగిసిందంటావా?"

వామన్రావింకా సిసలైన జవాబుకోసం ఎదురు చూస్తూనే కూర్చున్నట్టు వినికిడి!! ■

